# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 005 మంగళవారం 07-07-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


# భవిష్యత్తులో ఎల్కతుర్తి మరింత అభివృద్ధిలో ముందంజ

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం భవిష్యత్తులో అభివృద్ధిలో మరింత ముందం జలో నిలుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తి జంక్షన్ వద్ద మడిపల్లి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు కాకతీయ పట్ట ణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 13 కోట్లతో చేపట్టిన బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, కుడా వైస్ చైర్‌పర్సన్ ఒ హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీలతో కలసి సోమవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామా లకు మండల కేంద్రానికి రహదారి అనుసంధానం పెరుగుతుందన్నారు.

ఎల్కతుర్తి మండల కేంద్రానికి కోర్టు, విద్యుత్ ఉపకేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలు వస్తున్నాయన్నారు. తద్వారా ఎల్కతుర్తి మరింత అభివృద్ధిని భవిష్యత్తులో సాధిస్తుంద న్నారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం కుడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. రహదారి నిర్మాణానికి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు.రోడ్డు నిర్మాణం కావాలని నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు దృష్టికి తీసుకువచ్చారని, దీంతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి కావాలని సూచించారు.ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్మాణంతో కనెక్టివిటీ పెరిగి గ్రామాలు అభివృద్ధి చెందుతా యన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా సీపీవో అజిత్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎల్కతుర్తి నుండి దామెర వెళ్లే ప్రధాన రహదారిని మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ప్రజలకు ఇచ్చిన హామీల అమలే మా లక్ష్యం

## అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం.. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ దత్త క్షేత్రం, కాపువాడ ప్రాంతాల్లో సుమారు రూ.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు.నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎలాంటి రాజీ ఉ ండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అత్యవసర అవస రాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం ప్రారంభిం చిన పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురా వాలని అధికారులకు చెప్పా రు.ఒకే ప్రాంతంలో రెండుసార్లు పనులు జరిగి ప్రభుత్వ ధనం వృథా కాకుండా శాస్త్రీయ ప్రణాళికతో పనులు చేపడుతు న్నామని తెలిపారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రభావం లేని ప్రాంతాల్లో ముందుగా రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామని, అవసరా లను బట్టి పనులను ఏ,బీ కేటగిరీలుగా విభజించి అమలు చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పర్యటనపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రూ.30 వేల కోట్లలో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో లక్ష కోట్లకు పైగా ఖర్చు చేశారని ఆరోపిం చారు.నిర్మించిన ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు దెబ్బ తిన్నప్పటికీ ఇప్పుడు కాళే శ్వరం సందర్శించి విమర్శలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నా రు. ముందుగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా వరంగల్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం వరదల సమయంలో ప్రజలను ఆదుకోవడంలో బీఆర్‌ఎస్ పూర్తి స్థాయిలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు తక్షణమే ఒక్కొక్కరికి రూ.15 వేల ఆర్థిక సాయం, ఆరు కిలోల రేషన్ అందించిందని గుర్తు చేశారు. ప్రజల కష్టకాలంలో అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో గత మూడేళ్లలో ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని ఎమ్మెల్యే తెలిపారు.

గత పాలకులు ఒక్కో డివిజన్‌కు పరిమిత నిధులే కేటాయించ గా, ప్రస్తుతం ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఎన్నికలు ఉన్నప్పుడే ప్రజల్లోకి వచ్చే రాజకీయాలు తమవి కావని, గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల మధ్య ఉంటూ సమస్య లను పరిష్కరిస్తున్నామని అన్నారు.హనుమకొండలో ఇటీవల జరిగిన భూ వేలంపై ప్రతిప క్షాలు చేస్తున్న ఆరోప ణలను ఎమ్మెల్యే ఖండించారు.

మార్కెట్ విలువ కంటే తక్కువ ధరకే భూములు విక్రయించా రనే ప్రచారం పూర్తిగా అవాస్త వమని చెప్పారు. నిజంగా అంత తక్కువ ధరకే భూమి దొరుకుతుందని భావిస్తే వేలంలో పాల్గొని కొనుగోలు చేయాలని ప్రతిపక్ష నాయకు లకు సవాల్ విసిరారు. ప్రభు త్వానికి ఆదాయం వచ్చే విధంగా పూర్తి పారదర్శకంగా వేలం నిర్వహించామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాం లో ప్రభుత్వ భూముల కేటా యింపులు, ఆక్రమణలు, అవినీతిపై సమాధానం చెప్పాల్సిన వారు ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తు న్నారని విమర్శించారు. హనుమకొండ బస్‌స్టాండ్, స్టేడియం వంటి కీలక అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చేందుకే భూముల వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు.తాను వ్యక్తిగత విమర్శల రాజకీయాలు చేయనని, అభివృద్ధే తన రాజకీయ సిద్ధాంతమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత పదేళ్లలో రాని స్థాయిలో గత మూడేళ్లలో వరంగల్‌కు అభివృద్ధి నిధులు తీసుకొచ్చా మని పేర్కొన్నారు. అభివృద్ధి అంశంపై ఎవరైనా చర్చకు వస్తే ప్రజల సమక్షంలో వాస్తవాలను వివరించడానికి సిద్ధంగా ఉన్నానని, వరంగల్ జిల్లాకు గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగంగా చర్చి ద్దామని ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరారు.

2లో

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి వివేక్



**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్‌లో భాగంగా 9వ వార్డు వీధుల్లో వాకింగ్ చేస్తూ ప్రజలను ఆపాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలను స్వయంగా అడిగి వార్డులో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులపై ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వి శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు మున్సిపాలిటీ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ కోసం గళమెత్తిన నాయకుడు ప్రణయన్న..

## ప్రణయ భాస్కర్ ఆశయసాధనలో ముందుకెళ్తున్నాం..

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం







**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మాజీ మంత్రివర్యులు, తెలం గాణ ఉద్యమకారులు, మాజీ శాసనసభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.బాలసముద్రం బీఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో..దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి సందర్భంగా మొదట వారి చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా..వడ్డేపల్లి ఇంటిలో, హనుమకొండలోని కుమార్‌పల్లి మార్కెట్ వద్ద, పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న లెప్రస్ కాలనీ, ఫాతిమానగర్ దగ్గర ఉన్న హౌస్ ఆఫ్ జాయ్, వడ్డేపల్లి చౌరస్తాలోని ప్రణయ్ మార్గ వద్ద, వడ్డేపల్లిలోని ప్రణయ్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పండ్లు, ఆహార పదార్థాలు అందజేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అను నిత్యం ప్రజల పక్షాన పోరాడిన నేత ప్రణయన్న అని కొని యాడారు.

అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ వాణి ని వినిపించిన తెలంగాణ బిడ్డ,ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రణయ్ భాస్కర్ ని గుర్తు చేశారు తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొన సాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమ కారుడు ప్రణయ్ అన్న అని తెలిపారు. మలిదశ ఉద్యమాన్ని విజయ తీరాలకు చేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రణయ్ అన్న సేవలను కొనియాడారని గుర్తు చేశారు. ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నామని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. వారు చూపిన బాటలోనే నడుస్తూ... స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామాకు సైతం వెనకాడకుండా పోరాటం చేయడం జరిగింది.తెలంగాణ ప్రజలకు రుణపడి, ఉమ్మడి జిల్లా వరంగల్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

# రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించాలి..

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ కమిషనరేట్ పోలీసు లు రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. హైదరాబాద్ మల్కాజిగిరి కమిషనర్ పరిధిలో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పాల్గొనేందుకు తరలి వెళ్తున్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకా రులకు ప్రోత్సాహిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆల్ ది బెస్ట్ తెలియపరుస్తూ, గతంలో మాదిరిగానే వరంగల్ పోలీస్ క్రీడాకారులు పతకాలను సాధించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు శ్రీనివాస్ , ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

## వర్ధంతి వేడుకల్లో కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్



**ప్రత్యక్ష సాక్షి కోరుట్ల**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పురస్కరించుకొని కోరుట్లలోని జగ్జీవన్ చౌరస్తా వద్ద డాక్టర్ జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, స్థానిక కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఎంతో పోరాటం చేసి భారత దేశ స్వాతంత్ర్యం కొరకు, భారత ప్రభుత్వంలో వ్యవసాయ రంగ శాఖ మంత్రివర్యులుగా ఉండి హరిత విప్లవం వ్యవసాయానికి నాంది పలికి నూతన అధ్యాయానికి చొరవ చూపి కేంద్ర మంత్రి పదవులు కొనసాగుతూ భారత దేశ ఉప ప్రధానిగా కొనసాగారన్నారు. ఇలాంటి మహానుభావుల వర్ధంతి నిర్వహించాలని, అందరూ ఐకమత్యంగా పార్టీలకతీతంగా పాల్గొని, చేసిన సేవలు చాటి చెబుతూ చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఏదైనా విద్యతోనే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారని, మహనీయులు చూపిన మార్గంలో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'


## జూలై 7.. తొలితరం తెలుగు నటి కొమ్మూరి పద్మావతీదేవి జయంతి సందర్భంగా

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు.

తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. "జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు.

ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ

'రైతుబిడ్డ' : గంగారత్నం, వేదాంతం రాఘవయ్య, సుందరమ్మ



చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు.

'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# ఎస్ఓటు జిఎం జి.ఎల్ ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించిన ఫీటర్, ఎలక్ట్రిషన్స్..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఏరియా అండర్ గ్రౌండ్ టెక్నీషియన్స్ అల్ ఎలక్ట్రీషియన్స్,ఫిట్టర్స్, వెల్డర్స్ కు సంబంధించి సరపేస్ కు ఉన్న ఖాళీలను సీనియరిటి ప్రతిపదికన భర్తీ చేయాలనీ మందమర్రి ఏరియా జిఎం ఆఫీస్ లో  ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్. ప్రసాద్ ను కలిసి వారికీ టెక్నీషియన్స్ అందరు కలిసి వినతి పత్రం అందచేశారు. అధికారులు దీనికి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఫీట్టర్, ఎలక్ట్రిషన్, పలువురు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సంక్షేమము పిఆర్‌టియుతోనే సాధ్యం

## జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా లో పిఆర్టియు టిఎస్ ఐనవోలు మండల శాఖ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఐనవోలు మండలంలోని పాఠశాలలలో పిఆర్టియు టీఎస్ 2026 -2027 విద్యా సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమంనిర్వహింరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అపరిష్కృత ఉపాధ్యాయ సమస్యల సాధన పిఆర్టియుతోనే సాధ్యమవుతుందని పలు పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. బతకలేని బడిపంతులు స్థాయి నుండి అనేక సౌకర్యాలను తీసుకొచ్చిన సంఘం అని అన్నారు. ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వాలు కొంత నిర్లక్ష్యం కారణంగా పి.ఆర్.సి, డి ఏ లు మరియు అనేక రకాల బిల్లులు పెండింగ్లో పెట్టడం సగటు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా పరిణమిచ్చిందని అన్నారు.

ప్రభుత్వము వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో గ్రా=జ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వము కొన్ని అంశాలను పరిష్కరిస్తామని చెబుతూ ఆలస్యం చేయడము బాగోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వము, హైకోర్టు 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము కాలయాపన చేయడం దురదృష్టకరమన్నారు. అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో సిపిఎస్ ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ అమలుపరుస్తామని చెప్పి దాదాపు మూడు సంవత్సరాలైనా అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులలో అసహనం పెరిగిపోతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము వెంటనే సిపిఎస్ రద్దు, అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను కలగజేయాలని అదేవిధంగా ఏకీకృత సర్వీస్ రూల్స్ ను అమలు చేసి అన్ని రకాల ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో సంఘపక్షాన పెద్ద మొత్తంలో ఉద్యమ బాట పడతామని ఉపాధ్యాయులు అందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి అయినవోలు మండల శాఖ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరునగరి సూరిబాబు వేల్పుల కొమురయ్య, జిల్లా అసోసియేట్ కార్యదర్శులు కన్నబోయిన ప్రశాంత్, కుండె కిరణ్, కిన్నర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంతిని పాఠశాలకు త్రాగునీటి వాటర్ కూలర్ బహుకరణ

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా లోని పంతిని గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంతిని పాఠశాలకు సోమవారం రోజున హైదరాబాద్ వాస్తవ్యులైనటువంటి కీర్తిశేషులు సోలేటి జగన్నాథమూర్తి జ్ఞాపకార్థం వీరి సోదరి అయినటువంటి శైలజ సపాన్ దాస్  25,000 రూపాయలు విలువ కలిగిన 60 లీటర్ల సామర్థ్యం కలిగిన త్రాగునీటి వాటర్ కూలర్ ను ఈరోజు పాఠశాలకు బహుకరించడం జరిగింది దీనిని ఈరోజు వారి యొక్క మరియొక సోదర అయినా డాక్టర్ శైలజ సహజ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. విద్యార్థులు ఈ తాగునీటి సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అలాగే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను



అధిరోహించాలని వీరు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి ఆనందం ఉపాధ్యాయులు రవీందర్ స్వాతి , వార్డు సభ్యులు మధుగారు, రజిత పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవా లని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆమె తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శిం చారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను తనిఖీ చేసి, వాటి స్వాధీనానికి గల కారణాలు, కేసుల పురోగతి గురించి సంబంధిత అధికారు లను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు నమోదులు, ఇతర పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకుని, వారి విధి నిర్వహణపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీసులు ప్రజల సేవకులనే భావనతో విధులు నిర్వహిం చాల్సిన బాధ్యత ఉందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాద పూర్వకంగా వ్యవహరించా లని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి రసీదు అంద జేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించారనే నమ్మకం ప్రజల్లో కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను అనవసరంగా ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదుల విషయంలో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, వెంటనే స్టేషన్ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచిం చారు. అలాగే శాఖాపరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే సమర్పించాలని, వాటి పరిష్కార ప్రక్రియను స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ పర్యవేక్షించి, బాధ్యతాయుతంగా నిర్వహిం చాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీలు నర్సింహారావు, సత్యనారాయణ, హనుమ కొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన వన్నాల వెంకట రమణ..

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా ఉర్సు కరిమాబాద్ కు చెందిన మేకల లింగమూర్తి కుమార్తె మేకల సంజన కిట్స్ కళాశాల లో ఇంజినీరింగ్ చదువుతున్నది పరీక్ష ఫీజు కొరకై ఆర్థిక ఇబ్బందుల వలన తన తండి మేకల లింగమూర్తి అభ్యర్థన మేరకు వాక్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధీ డాక్టర్ వన్నాల వెంకటరమణ అనంతరం వారు మాట్లాడుతూ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వాక్ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల సహాయం కొరకు స్థాపించి, సుమారు 600 పై చిలుక కుటుంబాలకు వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో నెలకు 10 కిలోల ఉచిత బియ్యం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలు,



పేద పిల్లలు చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ , రత్నం సతీష్ షా, రఘున్న రెడ్డి దోమల భవన్ శంకర్ మరియు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దళిత బహుజనులకు అనునిత్యం సహకారమందిస్తా..

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం







సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

దళిత బహుజన ఫ్రంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా 11వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాగా... ఈ సమావేశాన్ని నక్కలగుట్ట లో ఉన్న హరిత హోటల్ లో డీబీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధులు సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ దళిత, గిరిజన, బహుజన వర్గాల ప్రజల పక్షాన డీబీఎఫ్ పోరాటం చేయడాన్ని అభినందించారు, భారత రాజ్యాంగ నిర్మాత, డా,బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధా నాన్ని సమిష్టిగా ముందు కు తీసుకెళ్దామని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నేత, జోరిక రమేష్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి, శంకర్,రాష్ట్ర నాయకులు రౌతు రమేష్,జిల్లా నాయకులు చుంచు రాజేందర్, మంద వీర స్వామి, రాంచందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న స్వామి దేవస్థాన కమిటీ ఎన్నిక

## అధ్యక్షునిగా కోరే సదానందం, ప్రధాన కార్యదర్శిగా కోరే నాగరాజు ఎన్నిక



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలోని కరీమా బాద్ శ్రీ బీరన్న స్వామి దేవ స్థానంలో సోమవారం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్య క్షులు కోరే సదానందం,ఉపా ధ్యక్షులు గొట్టే సదానందం, ప్రధాన కార్యదర్శి కోరే నాగ రాజు, సహాయ కార్యదర్శిగా వాసూరి శ్రీనివాస్, కోశాధికారి నరిగే లక్ష్మణ్, ముఖ్య సలహాదారులుగా కంకల మల్లేశం, కోరే కుమారస్వామి, బండారి రాజేశ్వర్, మండల కొమురెల్లి, ఆర్గనైజర్లు నంద నవీన్ కోరే రమేష్ ఏరా భార్గవ్ కార్యవర్గ సభ్యులుగా కంచ తిరుపతి, కంకల శంకర్, ఎమ్మ వేణు, అన్న శ్రీనివాస్ గొట్టే మల్లేశం మురికి చిన్న రవి కంచె మెట్టయ్య కొమ్ము రాజు తదితరులు ఎన్నికయ్యారు అనంతరం అధ్యక్షుడు సదా నందం ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కుల బాంధవులకు సేనార్తి మాపై నమ్మకంతో ఈ పదవిని మాకు ఇచ్చినందుకు ఆలయ అభి వృద్ధికి కృషి చేస్తామని, కుల పెద్దలకు కులస్తులకు కృత జ్ఞతలు తెలిపారు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి లను కుల పెద్దలు శాలువా లతో సన్మానించారు.

# వైరాగ్యంకు సన్మానం

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

ఆచార్య పద్మశ్రీ డా.కొలకలూరి ఇనాక్ 88 వ జన్మదినశీ సందర్భంగా హిమాయత్ నగర్ హైదరాబాద్ లోని శారద కల్చరల్ హాల్లో సంగీత సాహిత్య సాంస్కృతిక సమన్వయ సంస్థ ఘనంగా నిర్వహించారు ఈ కవి సమ్మేళనంలో కరీంనగర్ కు చెందిన కవి, రచయిత, విమర్శకులు భవానీ సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ ఆదర్శవంతం కవిత చదివి ఆహుతులను ఆకట్టు కున్నారు. మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు గనుల శాఖ పూర్వ డైరెక్టర్ డా.వి.డి. రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన సభలో ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు డా. బిక్కి కృష్ణ, విమల సాహితీ సంస్థ అధ్యక్షులు డా.జెల్ది విద్యాధర్ ల సమక్షంలో ఆచార్య పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్ గారి చేతుల మీదుగా వైరాగ్యం ప్రభాకర్ సన్మానం పొందారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు సాహితీవేత్తలు, కవులు వైరాగ్యం ప్రభాకర్ ని అభినందించారు.



# రుక్మిణీ కల్యాణం

పోతన భాగవతం దశమ స్కంధం పూర్వభాగం, 'రుక్మిణీ కృష్ణ కల్యాణ' ఘట్టంతో అట్టహాసంగా, అపూర్వంగా- అపురూపంగా సమాప్తమవుతుంది. రుక్మిణీ కృష్ణ కల్యాణం జీవ జగత్ కల్యాణ సంధాయకం. శుక యోగి రాజ యోగి పరీక్షిత్తుతో- పృథివీపతీ! ఆనర్త దేశ ప్రభువు రైవతుడు బ్రహ్మదేవుని ప్రేరణచే తన పుత్రిక రేవతిని బలరామస్వామి కిచ్చి వివాహం జరిపించాడని నీకు ముందే- నవమ స్కంధంలో వివరంగా వినిపించాను.

మ॥ 'ఖగనాథుండమరేంద్రు గెల్చి సుధమున్ గైకొన్న చందంబునన్
జగతీనాథుల జైద్య పక్ష చరులన్ సాళ్వాదులం గెల్చి
ద్రగుడై చక్రి వరించె భీష్మక సుతన్ రాజీవీగంధిన్ రమా
భగవత్యంశ భవన్ మహాగుణమణిన్ బాలామణిన్ రుక్మిణిన్'.

బలరామునికి పరిణయం కాగానే, పూర్వం ఖగనాథుడు- పక్షి రాజైన వినతాసుతుడు గరుత్మంతుడు సమరంలో అమరేంద్రుని గెలిచి సుధను- అమృతాన్ని సాధించినట్లు, పన్నగశాయి హరించేది దేశాధిపతి ఐన శిశుపాలుని, వాని పక్షం వహించిన సాళ్వుడు మొదలైన క్షుద్ర భూపతులను ఓడించి భద్రగుడై- శోభన మూర్తియై, భీష్మక మహారాజు పుత్రిక భైష్మి- రుక్మిణిని వరించి, హరించి పాణిని గ్రహించాడు. ఆ రుక్మిణి రాజీవగంధి- పద్మం వంటి దేహ పరిమళం కలది. ఇది సామాన్యార్థం. రాజీవం అనగా నారాయణ మంత్రమని కోశార్థం. రాజీవగంధి అనగా నారాయణ మంత్రార్థమే శరీర సుగంధంగా కలిగిన నారాయణి- మహాలక్ష్మి అని పరమార్థం! రమా భగవత్యంశ భవ- సాక్షాత్ పరమేశ్వరి ఐన లక్ష్మీదేవి అంశతో ఆవిర్భవించినది. మహాగుణమణి- దీనిని, అర్థం చెప్పడం సాధ్యం కాని సమాసమని అన్నారు విశ్వనాథ వారు. శమము, దమము మొదలైన మహా- ఆత్మీయ గుణాలే మణులు. అట్టి మహా గుణమణులు కలది, మహా గుణవతీమతల్లులలో శ్రేష్ఠురాలు. బాలామణి- కన్నెలలో మిన్న. సుధమున్ గైకొన్న చందంబునన్- ఈ ఉపమానంలో రుక్మిణి సుధవంటిది- అనగా అమృత స్వరూప. 'స్వధాం సుధాం, పద్మినీం, పద్మగంధినీం' అన్న మహాలక్ష్మి నామాలు ఇచ్చట అనుంధేయాలు. 'వైనతేయశ్చ పక్షిణాం' (గీత)- పక్షులలో గరుత్మంతుడు శ్రీకృష్ణ పరమాత్మ విభూతి. ఇలా శుకయోగి పలుకగా పరీక్షిన్నరేంద్రుడు ఇట్లు ప్రశ్నించాడు..

మునీంద్రా! మునుపు గోవిందుడు స్వయంవరానికి వచ్చి భైష్మి- భీష్మక సుతను రాక్షస వివాహ (రాక్షసో యుద్ధ హరణాత్) విధానంతో గ్రహించాడని చెప్పావు. శ్రీకృష్ణుడు ఒంటరిగా వచ్చి సాళ్వాది తుంటరులను జయించి ఆ రాకుమారిని జంటగా చేకొని ఇంటికి ఎలా చేరగలిగాడు? అంతేకాక బ్రాహ్మణోత్తమా!

శా॥ 'కల్యాణాత్మకమైన విష్ణుకథ లాకర్ణించుచున్ ముక్తవై
కల్యుండెవ్వడు తృప్తుడౌనవి వినంగా గ్రొత్తలౌచుండు సా
కల్యం బేర్పడ భూసురోత్తమ! యెఱుంగం బల్కవే రుక్మిణీ
కల్యాణంబు వినంగ నాకు మదిలో గౌతూహలం బయ్యెడిన్'-

'అభయమిచ్చే శుభదాయకాలైన విష్ణు కథలు పటుతరం- శ్రద్ధగా వింటేచాలు, కటువైన మనో వికారాలు- అశుభ వాసనలన్నీ మటుమాయమైపోతాయి. అలా మనసులోని మలదోషాలు తొలగిపోయిన వాడెవడూ ఇలలో ఆ గాథలు వింటూ తృప్తి చెందడు. ఇక చాలని అనడు. ఏల? ఆ కథలు నిత్య నూతనాలు- విన్నకొద్దీ ఎప్పటికప్పుడు సరికొత్తగా ఉంటాయి. 'రుక్మిణీ కల్యాణం' కథ వినాలని నాకు చాలా కుతూహలం- ఉబలాటంగా ఉంది. కాన సమగ్రంగా వినిపించు'. సహజ పండితుడు కవన శిల్పి పోతన చెక్కిన రసవత్తరమైన అనేక లసత్తర- జాజ్వల్యమాన మహత్తర కళాఖండాలలో 'రుక్మిణీ కల్యాణం' ఒకటి. శ్రవణ భక్తుడైన ఉత్తరా తనయుడు పరీక్షిత్తు కథా శ్రవణం పట్ల తనకున్న ఉత్సుకతని పైవిధంగా కనపరచాడు. శ్రవణానికున్న శక్తిని గ్రహించిన ఏ వ్యక్తికైనా ఎంత విన్నా తనివి తీరదు. విన్నకొద్దీ వాని శ్రవణేచ్ఛ వృద్ధి పొందుతుందని మనవి. పూర్వ పుణ్యం లేకపోతే శ్రవణేచ్ఛ కలుగదు. 'నరాస్తే పశవః ప్రోక్తా యేషాంన శ్రవణాదరః'- శ్రవణం పట్ల శ్రద్ధాభక్తులు లేని మనుష్యులు పశు సమానులని స్మృతి. 'అనఘా! ఆసక్తితో ఆలకించే రసజ్ఞ- భావుక హృదయులకు 'స్వాదు స్వాదు పదే పదే'- మాటమాటకు అధిక మధురమైనవి విష్ణు కథలు. యోగ యాగాదులతో మేము తృప్తులం. కాని, కథా శ్రవణంలో అతృప్తులం' అని అంటారు సూతమునితో శౌనకాది మహర్షులు.

క॥ 'భూషణములు సెవులకు బుధ
తోషణము లనేక జన్మ దురితౌఘ విని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు గరుడ గమను గుణ భాషణముల్'

'గురుదేవా! గరుడగమనుని- నీలవర్ణుని వెన్నుని గుణగణాలు వర్ణించే సంభాషణలు కర్ణాభరణాలు- చెవులకు అలంకారాల వంటివి. అవి బుధులకు ('బుధా భావ సమన్వితాః'- గీత) భక్తి భావ మండితులైన పండితులకు నిండైన ఆనందాన్ని అందించేవి. పలు జన్మల పాప సమూహాలను రూపుమాపేవి. అవి వాస్తవంగా సకల శుభ వ్రాతా- సమూహాలకు భేరీ మృదంగ ఘోషణాలు- మ్రోతలు!' 'విష్ణు కథాః నిత్య నూతనాః'- 'అవి వినంగా గ్రొత్తలౌచుండు'.. ఆహా! ఎంత అందమైన అనువాదం. ఐనా, డెందంలో తృప్తి- ఆనంద పడక, శ్రవణ భక్తి యెడల తనకున్న సడలని శ్రద్ధాసక్తులను పరీక్షిత్తు ముఖతః వీనుల విందైన పై కంద పద్యంలో పొందుపరచకుండా ముందుకు సాగలేకపోయాడు భక్త కవి చందురుడు పోతన్న.

శుక ఉవాచ- రాజా! విను, కుండిన నగరం రాజధానిగా గల విదర్భ దేశానికి ప్రభువు భీష్మకుడు. అతడు మహావీరుడు. దొడ్డ- గొప్పరాజు. ఆయనకు ఐదుగురు పుత్రులు. పెద్దవాడు రుక్మి అనయుడు- నీతిమాలినవాడు. రుక్మరథ, రుక్మబాహు, రుక్మకేశ, రుక్మమాలులు అతని అనుజులు. ఈ ఐదుగురికి కడగొట్టు చెల్లెలై భీష్మకుడికి ఒక కుమార్తె కలిగింది. ఆమె 'రుక్మిణి' అను నామధేయంతో ప్రసిద్ధి గాంచింది. 'రుక్మము' అనగా హిరణ్యం- బంగారం. హిరణ్యం పరబ్రహ్మకు ప్రతీకం. 'హిరణ్యవర్ణాం హరిణీం'- హిరణ్యవర్ణ- మేలిమి బంగారు చాయ కలిగిన రుక్మిణి పరబ్రహ్మను తెలియజేయు బ్రహ్మవిద్యా స్వరూపిణి. భీష్మకుడు దొడ్డరాజు. ఏమిటా దొడ్డతనం- పెద్దరికం? అంటే స్థితప్రజ్ఞత్వం, బ్రహ్మనిష్ఠత్వం! భీష్మకుడు బ్రహ్మవేత్త కాకపోతే రుక్మిణికి- బ్రహ్మవిద్యకు జనకుడు కాగలడా?

'చంద్రాం చంద్ర సహోదరీం'- శుక్లపక్షంలోని చంద్రరేఖ వలె రుక్మిణి దినదిన ప్రవర్ధమానురాలవుతూండగా, 'పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభాం'- ఆమె 'ప్రభా'- కాంతిరూపిణి కాన భీష్మకుని రాజమందిరం ఓజ- శోభాకాంతులతో తేజరిల్లింది. రుక్మిణీ బాల తన తొలి యౌవనంలో పితృగృహానికి వస్తున్న అతిథుల వలన అచ్యుతుని- కృష్ణుని రూప, బలాది సద్గుణాలను విని, తనకతడే తగిన వరుడని నిశ్చయించుకుంది.

క॥ 'ఆ లలన రూపు బుద్ధియు
శీలము లక్షణము గుణము జింతించి తగన్
బాలారత్నము తనకి
ల్లాలుగ జేకొందుననుచు హరియుం దలచెన్'


'ఆ బాలామణియగు రుక్మిణి రూపం, వివేకం, శీలం- సత్ప్రవర్తన, శుభ లక్షణాలు, సద్గుణాలు అన్నీ గ్రహించి ఆ లీలా మానుష విగ్రహుడు కూడా ఆమెను తనకు ఇల్లాలుగా స్వీకరించాలని నిర్ణయించుకున్నాడు' రుక్మిణీ కృష్ణులు పరస్పరం ఇలా పెండ్లాడాలని తీర్మానించుకోగా%

ఉ॥ 'బంధువులెల్ల గృష్ణునకు బాలికనిచ్చెదమంచు శేముషీ
సింధువులై విచారములు సేయగ వారల నడ్డుపెట్టి దు
స్సంధుడు రుక్మి కృష్ణునెడ జాల విరోధము జేసి మత్తపు
ష్పంధయ వేణినిత్తు శిశుపాలున కంచు దలంచెనంధుడై'.

శుకుడు- 'రాజా! బుద్ధిమంతులైన బంధుజనులందరూ రుక్మిణిని కృష్ణునకిచ్చి వివాహం చెయ్యాలని ఆలోచనలు జరుపుతుండగా, వారందరినీ త్రోసిరాజని- తిరస్కరించి దుష్టుడు, అంధుడు- అజ్ఞాని ఐన రుక్మి మాత్రం కృష్ణుని పట్ల- 'చోరుడని, జారుడని, రాజ్య హీనుడని' మిక్కిలి విరోధం వహించి, మత్తపుష్పంధయ వేణిని- గండు తుమ్మెదల పిండు (బారు) వంటి నల్లని జుట్టు- జడగల, తన చెల్లెలిని తనకిష్టుడు, చేది రాజైన శిశుపాలునికి కట్టబెట్టాలని పట్టుబట్టాడు.' బంధువులు శేముషీ సింధువులు- సముద్రమంత విశాలమైన బుద్ధి గలవారెలా అయ్యారు? అంటే, రుక్మిణీ కృష్ణులు 'మాతాచ కమలాదేవీ పితాదేవో జనార్దనః'- ప్రకృతి పురుషులు, జగజ్జననీ జనకులైన లక్ష్మీనారాయణులు అన్న స్పృహ, స్ఫురణ ఉన్నవారు కనుక. రుక్మి దుస్సంధుడు- దుష్టమైన సంధ- ప్రతిజ్ఞ, సంయోగం కలవాడు. ఏమిటా ప్రతిన? చెల్లెలు రుక్మిణిని శిశుపాలునికి ఇస్తానని వానికి ఇచ్చిన పొల్లు- వ్యర్థమైన మాట. మరి ఆ దుష్టమైన సంయోగం- కూర్పు ఏమిటి? రుక్మిణికి ఇష్టం లేని శిశుపాలుని వరునిగా వరించడం.

శిశు, బాల శబ్దాలకు వేదాంత శాస్త్రంలో 'అజ్ఞాని' అని అర్థం. 'శిశుపాలుడు' అనగా అజ్ఞానులను పెంచి పోషించే మహామూరా?గ్రేసర చక్రవర్తి అని తాత్పర్యం. రుక్మి అంధుడు- అనగా కళ్లు లేని కబోది అని కాదు. కళ్లున్నా సత్యాన్ని కనలేనివాడు. తత్తం 'కృష్ణస్తు భగవాన్ స్వయం'- (కృష్ణుడు సాక్షాత్ భగవంతుడు) అని తెలియని వాడని అర్థం. బ్రహ్మవిద్యను అనధికారి, అయోగ్యునికి- అజ్ఞానికి సమర్పించబూనటమే రుక్మి అంధత్వం. సూర్యుని ప్రభావం గుడ్లగూబకేమి తెలుస్తుంది? పై ఉత్పలమాలకి మూల శ్లోకం 'బంధూనా మిచ్ఛతాం దాతుం..' చాల స్వభావోక్తిగా- వాచ్యార్థ ప్రధానంగా ఉంది. (రాజా! బంధువులంతా తన చెల్లిని నల్లనయ్యకు ఇవ్వాలని ఉవ్విళ్లూరు- తహతహలాడుచుండగా కృష్ణద్వేషి రుక్మి మాత్రం వారిని వారించి, ఆమెకు చైద్య- శిశుపాలుని వరునిగా చేయ ఇచ్ఛగించాడు). కాని, అమాత్యుడు ఈ స్వభావోక్తిని గాఢమైన గూఢోక్తిగా మలచి పై ఉత్పల (కలువపూల) మాలలో స్వారస్యంతో కూడిన ఆధ్యాత్మిక- తాత్త్వికమైన అర్థ పరిమళాలు గుబాళింపజేశాడు.

# దేవుడు వేసిన తీపి దండన



మానవ సమాజంలో పండుగలకు ఎల్లప్పుడూ ఒక విశేషమైన స్థానం ఉంది. 'ఆనందమయో అభ్యాసాత్' అని చెప్పినట్టు ప్రతి జీవాత్మ నిత్యం ఆనందం కోసమే పరితపిస్తుంటుంది. పండుగల ఉద్దేశం కూడా ఆ ఆనందాన్ని మనకు చేరువ చేయడమే. ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలలో కూడా నేడు ఆనందోత్సాహాలతో నిర్వహించుకుంటున్న ఎన్నో ఆధ్యాత్మిక ఉత్సవాలను ఈ ప్రపంచానికి పరిచయం చేసినవారు భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాదులవారు. అలా వారు పరిచయం చేసిన దండన మహోత్సవాన్ని గురించి మీరెప్పుడైనా విన్నారా? ఏడాదికోసారి జూన్ నెలలో నిర్వహించే ఈ పానిహటి చిడా-దహి దండన మహోత్సవం విశేషాలివి..

దండన అంటే అపరాధికి వేసే శిక్ష. మరి దాన్ని ఉత్సవంగా జరుపుకొనే సంప్రదాయమూ ఉంది. బ్రహ్మ-మధ్వ-గౌడీయ సంప్రదాయాన్ని అనుసరించే వారంతా దండన మహోత్సవాన్ని కన్నులపండువగా చేసుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా కృష్ణ తత్త్వాన్ని ప్రచారం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ ఈ వేడుకను పానిహటి చిడా-దహి దండన-మహోత్సవంగా నిర్వహిస్తున్నది. సుమారు 500 ఏండ్ల కిందట (క్రీ.శ. 1516) పశ్చిమ్ బెంగాల్‌లోని పానిహటి ప్రాంతంలో శ్రీ చైతన్య మహాప్రభువుల కాలంలో ఈ వేడుక నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా అటుకులు (చిడా) పెరుగు (దహీ) కలిపి తయారుచేసిన మధుర పదార్థాలను భక్తులందరికీ పంచారు. ఈ ఉత్సవాన్ని నిర్వహించడం వెనుక ఆసక్తికరమైన కథ ప్రచారంలో ఉంది.

బ్రహ్మ-మధ్వ-గౌడీయ సంప్రదాయంలో కృష్ణ నామ సంకీర్తన మార్గాన్ని విశేషంగా ప్రచారం చేసిన మహాభాగవతులైన ఆచార్యులెందరో ఉన్నారు. వీరందరిలో షడ్గోస్వాములుగా పేరొందిన ఆరుగురు గోస్వాములు బృందావనంలో ఉండేవారు. అత్యంత ఆకర్షణీయమైన లౌకిక భోగాలన్నిటినీ వీధిలోని గులకరాళ్లలా పరిత్యజించిన పరమహంస భక్తశిఖామణులు వీరు. బృందావనంలో లుప్తమైపోయిన అనేకానేక పవిత్ర స్థలాలను వెలికితీసి, కృష్ణ తత్త్వాన్ని అద్భుతమైన తమ రచనలతో లోకానికి అందించిన మహనీయులు. వీరిలో ఒకరు శ్రీల రఘునాథ దాస గోస్వామి. ఆయనే ఈ దండన ఉత్సవానికి మూలకారకుడు. అత్యంత సంపన్నులైన జమీందారు కుటుంబంలో పుట్టారు రఘునాథదాసు. చిన్నప్పటి నుంచి ఆయనకు శ్రీచైతన్య మహాప్రభువన్నా, శ్రీకృష్ణుడన్నా అమితమైన ఆసక్తి. గొప్ప సంపదలు ఉన్నప్పటికీ, వాటిపై ఆసక్తి మాత్రం ఉండేది కాదు. చిన్నతనంలో రఘునాథుడు ఒకసారి నామాచార్యులైన శ్రీ హరిదాస ఠాకూర్ మహాశయులను కలుసుకున్నారు. ఆధ్యాత్మిక పథంలో అడుగులు వేశారు. సాధు మహాత్ముల ఆశీర్వచనాలు భగవంతుడి సాక్షాత్కారానికి సోపానాలు అవుతాయి. అలా కొంతకాలానికి శ్రీ చైతన్య మహాప్రభువు సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన తర్వాత శాంతిపూర్ గ్రామంలో రఘునాథదాసు ఆయన్ను దర్శించుకున్నారు. ఆ క్షణమే తన సర్వస్వాన్నీ మహాప్రభువుల సేవకే అంకితం చేయాలనుకున్నారు. కొన్నాళ్లకు జగన్నాథపురిలోని చైతన్య మహాప్రభువును ఆశ్రయించాలని పలుమార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. ఇదిలా ఉండగా, ఒకనాడు రఘునాథదాసు మదిలో ఒక ఆలోచన మెదిలింది. తాను ముందుగా శ్రీ నిత్యానంద ప్రభువు అనుగ్రహం పొందగలిగితే, శ్రీ చైతన్య మహాప్రభువును చేరే మార్గం సుగమం అవుతుందనుకున్నారు. గౌడీయ పరంపరలో శ్రీ నిత్యానంద ప్రభువు ఆదిగురు తత్త్వానికి నిదర్శనం. గురువు కృపతోనే జీవుడు భగవంతుడి సన్నిధానాన్ని చేరగలడని సకల వేదాలూ వివరిస్తున్నాయి! గురువు ఆశీస్సుల కోసం పానిహటి గ్రామానికి వెళ్లారు రఘునాథదాసు. అల్లంత దూరం నుంచి నిత్యానంద ప్రభువును దర్శించుకున్నారు. అయితే, ముందుగా గురువును ఆశ్రయించనందుకు గానూ, నిత్యానందుల వారు రఘునాథదాసును మందలిస్తూ 'దొంగలా దూరంగా దాక్కున్న నీకు నేను దండన విధిస్తున్నాను. ఇక్కడి భక్తులందరికీ వెంటనే అటుకులు, పెరుగుతో తయారుచేసిన మధుర పదార్థాలను అందించు' అని ఆదేశించారు. ఆ మాటలకు ఎంతో సంతోషించిన రఘునాథదాసు రుచికరమైన చిడా-దహి (అటుకులు, పెరుగు) వంటకాలతో గొప్ప ఉత్సవాన్నే ఏర్పాటుచేశారు. ఇదే తన భక్తుడికి భగవంతుడు వేసిన తీపి దండన! రఘునాథదాసు భక్తి భావానికి శ్రీ నిత్యానందులు అత్యంత ప్రసన్నులు అయ్యారు. ఆయన అనుగ్రహం పొందిన రఘునాథుడు తర్వాతి కాలంలో చైతన్య మహాప్రభువుల సంకీర్తన ఉద్యమ ప్రచారంలో ప్రథములై గోస్వామి స్థాయిని చేరగలిగారు. ఆనాటి ఆ తీపి దండనకు గుర్తుగా చిడా-దహి మహోత్సవం ఏటా జూన్ నెలలో నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాన్ని ఇంటిల్లిపాదీ సులభంగా నిర్వహించుకోవచ్చు. అటుకులు, పాలు, పెరుగు, చక్కెర లేదా బెల్లం, పండ్లను కలిపి వంటకాలను సిద్ధం చేసి స్వామికి నివేదించాలి. ఆ ప్రసాదాన్ని మీ కుటుంబ సభ్యులందరికీ పంచిపెట్టి స్వీకరించడం ద్వారా భగవంతుని దివ్య ఆశీస్సులను పొందవచ్చు. మీకు సమీపంలోని హరేకృష్ణ మందిరంలో జరిగే ఉత్సవంలో పాల్గొనే ప్రయత్నం చేయండి. ముఖ్యంగా, ప్రతిరోజూ హరే కృష్ణ మంత్రాన్ని జపిస్తూ ఆనందంగా జీవించండి.

# చింత చిగురును మిస్ చేసుకోకండి

## దాని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (ప్రజాక్రాంతి) జూన్ :10: చింత చచ్చినా పులుపు చావలేదు%% అన్న సామెతను మీరు వినే ఉంటారు. ఆయా సందర్భాల్లో దీన్ని మనం పోలిక కోసం ఉపయోగిస్తుంటాం. అయితే పులుపు సంగతి ఎలా ఉన్నా చింతను తీసుకోవడం వల్ల మనకు ఆరోగ్యకర ప్రయోజనాలే కలుగుతాయి. ప్రధానంగా ఈ కాలంలో విరివిగా లభ్యమయ్యే

చింత చిగురుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వల్ల మనకు ఆరోగ్యం కూడా కలుగుతుంది. ఈ క్ర మంలో చింత చిగురును నిత్యం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్గా పనిచేసి విరేచనం సులభంగా అయ్యేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా చింత చిగురు బాగానే పనిచేస్తుంది.
2. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చింత చిగురు చెడు కొలెస్ట రాల్ను తగ్గించి అదే క్రమంలో మంచి కొలెస్ట రాల్ను పెంచుతుంది.
3. వణుకుతూ వచ్చే జ్వరం తగ్గాలంటే చింత చిగురును వాడాలి. ఎందుకంటే ఇందులోని ఔషధ కారకాలు వైరస్ ఇన్ఫెక్షన్లపై పోరాడుతాయి.
4. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
5. వేడి వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది.
6. గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. శరీరంలో ఎర్రరక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
7. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది.
8. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది.
9. చింత చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధి లభిస్తాయి. ఇందు వల్ల ఇది శరీరరోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు దీంట్లో ఉన్నాయి.
10. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
11. తరచూ చింత చిగురును తింటే ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి.
12. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారు చింత చిగురును తమ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.
13. డయాబెటిస్ ఉన్న వారు కూడా చింత చిగురును వాడవచ్చు. ఇది వారి రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.
14. ఆల్కహాల్ను ఎక్కువగా సేవించడం వల్ల కలిగే హ్యాంగోవర్ నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది.
15. చింత చిగురును పేస్ట్గా చేసి దాన్ని కీళ్లపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది.
16. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలు చింత చిగురులో ఉన్నాయి. ఇది యాస్ట్రిజెంట్లా పనిచేస్తుంది.
17. నేత్ర సంబంధ సమస్యలను కూడా చింత చిగురు దూరం చేస్తుంది. కళ్లు దురదగా ఉన్నప్పుడు కొంత చింత చిగురు తింటే ఉపశమనం కలుగుతుంది.

## ఈ ఆహారాలు థైరాయిడ్ ఔషధాలు

మన శరీర జీవక్రియలు సక్రమంగా సాగడంలో థైరాయిడ్ గ్రంథిది కీలకపాత్ర. పోషకాహార లోపం, మారిన జీవనశైలి వల్ల ఎంతోమంది థైరాయిడ్ సమస్యల బారినపడుతున్నారు. అందువల్ల థైరాయిడ్ ఆరోగ్యానికి అండగా నిలిచే కొన్ని రకాల పదార్థాలను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

ఉసిరి: ఇందులో విటమిన్ సి ఎక్కువ. థైరాయిడ్ ఆరోగ్యానికి ఉసిరి గొప్ప ఉపకారి. ఇది వెంట్రుకలకు మంచి టానిక్ కూడా. చుండ్రును నివారిస్తుంది. కుదుళ్లను బలోపేతం చేస్తుంది. మాడుకు రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. అలా వెంట్రుకల పెరుగుదలకు దోహదపడుతుంది.

కొబ్బరి: థైరాయిడ్ రోగులకు కొబ్బరి ఉత్తమమైన ఆహారం. మందకొడిగా సాగే జీవక్రియల క్రమాన్ని కొబ్బరి మెరుగుపరుస్తుంది. ఇందులో మీడియం చైన్ ఫ్యాటీ ఆమ్లాలు (ఎంసీఎఫ్ఏ), మీడియం చైన్ ట్రై గ్లిజరైడ్స్ (ఎంటీసీ) పుష్కలం. ఇవి జీవక్రియ రేటు మెరుగుపడటంలో సహాయపడతాయి.

గుమ్మడి గింజలు: గుమ్మడి గింజల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. మన శరీరం విటమిన్లు, మినరల్స్‌ను గ్రహించడంలో జింక్‌ది కీలకపాత్ర. శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌ను సమన్వయం చేయడంలో, సమతూకంలో ఉంచడంలో సహాయకారిగా ఉంటుంది.

# విద్యాలయాలంటే దేవాలయాలు.. ఇక్కడ రాజకీయాలు ఉండకూడదు..

## విద్యాకానుక కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

విద్యాలయాలంటే దేవాలయాలని.. ఇక్కడ రాజకీయాలు ఉండకూడదన్నదే మా ప్రభుత్వ ఉద్దేశ్యమని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో ఆమె విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు కూడా పాల్గొన్నారు. గతంలో పాఠశాల అభివృద్ధికి తనవంతు లక్ష రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే సునీత అందుకు సంబంధించిన నగదును అందజేశారు. ఆ తర్వాత విద్యార్థులకు ఎంజేపీ పాఠశాల సొసైటీ మొదటిసారిగా ట్రాక్ సూట్, ట్రాక్ షూస్ తో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కానుక కిట్లను అందజేశారు. విద్యార్థులకు అందించిన కిట్లను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు..

ప్రతి ఒక్కరూ దీనిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం పేరూరు కు చెందిన రామాంజినేయులు పదవ తరగతిలో 580 కి పైగా మార్కులు సాధించగా రూ. 10వేల చొప్పున పారితోషికం ప్రకటించారు. ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా విద్యార్థులకు ఆ నగదును అందజేశారు..

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి కార్పొరేట్ కు ధీటుగా రాణించినందుకు వారిని అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నసనకోట బాలికల పాఠశాల తరహాలోని ఇక్కడ కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ రెండు పాఠశాలలు జిల్లాకే కాకుండా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. విద్య కోసం ఈ ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో లాగా రాజకీయాలకు తావు లేకుండా విద్యా కానుక కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఉన్న నాయకులు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు...

# ఎర్రోజు వేంకటేశ్వర్లుకు డా.రావూరి భరద్వాజ జాతీయ అవార్డు ప్రదానం..

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నగునూర్ ,కరీంనగర్ లో పనిచేస్తున్న ఎర్రోజు వేంక టేశ్వర్లు రచనల ద్వారాముప్పై సంవత్సరాలుగా చేస్తున్న సాహిత్య కృషి గుర్తించి, రావూరి భరద్వాజ గారిపై రాసిన వ్యాసాలు, కవితలను పరిశీలించిన కమిటీ ఎర్రోజును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రతి ఏడాది ప్రదానం చేసే డా.రావూరి భరద్వాజ జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. రాష్ట్ర, జాతీయ కవుల,పండితుల సమక్షంలో సేవా సంఘం అధ్యక్షులు, కోసూరి రాజ శేఖర్, కార్యదర్శి కళా రత్న భవిరి రవి, ముఖ్య అతిథి విన్నకోట రవికుమార్ అడిషనల్ ఐజి,ఆంధ్రప్రదేశ్ ,

ప్రముఖ న్యూరాలజీ డాక్టర్ వజ్రాల శివకుమార్, విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తి తదితరుల చేతులమీదుగా విజయవాడ లోని రామమోహన్ గ్రంథాల యంలో అవార్డు ను అందుకున్నారు.



ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ, ఏ సి ఓ డా. జి వసుమతి సూపరిండెంట్ సురేష్ కుమార్ అధ్యాపకులు పి .శంకరయ్య, రాధిక తదితర అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించి,అభినందనలు తెలిపారు.

# విద్య రంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ




ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్


భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి లో ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్న నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న 27 వేల ప్రభుత్వ పాఠశాలలను కేవలం 4 వేలకు కుదించాలని ఉన్న ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరింది.

విద్యార్థులకు రెండు జతల యూని ఫాములు, పాఠ్యపుస్తకాలు సమయానికి అందించాలనీ, మధ్యాహ్న భోజన పథకానికి నిధులను పెంచాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర (ఇస్కాన్) వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలనీ, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసింది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలని పేర్కొంది. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా జరుగుతున్న పుస్తకాలు, యూనిఫార్ములు, నోట్‌బుక్స్ విక్రయాలను వెంటనే నిలిపివేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేసింది. శిథిలావస్థలో ఉన్న మరియు అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలలు, గురుకులాలు, జూనియర్ కళాశాలలకు సొంత భవనాలను నిర్మించాలని తెలిపారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని పెద్దపల్లి జిల్లా కమిటీ ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తాంద్ర గౌతమ్ సాహూ, తాళ్లపల్లి రాజు, రాజ్ కుమార్, నరేష్, అభిలాష్, రాహుల్, వినయ్, నితిన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.


# కేశాపూర్ గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన ఎంపీవో..

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ఎంపీవో రామకృష్ణ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను నిశితంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, డంపింగ్ యార్డులను సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతోపాటు డబ్బా, వర్షకొండ, మూలరాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గోదూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 18 మంది లబ్ధిదారులకు రూ. 6,14,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం రాజేశ్వరరావు పేట గ్రామంలో మెట్‌పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ప్రజలకు ఇంత ఉపయోగపడుతున్నాయని లయన్స్ క్లబ్ ప్రతి సంవత్సరం అన్ని మండలాలలో ఈ కంటి శిబిరం ఏర్పాటు జరుగుతున్నాయని ఇవే కాకుండా గుండె వైద్య శిబిరాలు క్యాన్సర్ శిబిరాలు పేదలకు మరిన్ని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు సెక్రెటరీ బొమ్మల శివ ట్రెజర్ జోగ



జగదీశ్వర్ సర్పంచ్ కాటం లక్ష్మీ శ్రీధర్ ఇల్లెందుల శ్రీనివాస్ గడ్డం శంకర్ రెడ్డి బొమ్మల శంకర్ ఆల్ రౌండర్ గంగాధర్‌లు పాల్గొన్నారు.

# ఎంజేపీ పాఠాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

## వచ్చే ఏడాది రాతపరీక్ష ద్వారా అడ్మిషన్లు ఉంటాయన్న సునీత



(ప్రత్యక్ష సాక్షి బ్యూరో అనంతపురం )

కీ శే పరిటాల రవీంద్ర పరితపించిన విధంగా, అత్యంత వెనుకబడిన రామగిరి ప్రాంతంలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల కల సాకారమైంది. నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్య ప్రారంభిచాలని దశాబ్ధ కాలంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఇక్కడ ఇంటర్మీడియట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపీసీ, బైపీసీ కోర్సులు మంజూరైన సందర్భంగా 10వ తరగతిలో 450మార్కులకు పైగా వచ్చిన విద్యార్థినిలు అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రిజర్వేషన్ ప్రకారం అప్లికేషన్లను పరిశీలించి, ఎంపికైన విద్యార్థినిలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు.

ముందుగా వాటిని శ్రీ తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. అనంతరం కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి ఆశీస్సులు తీసుకొని కళాశాలలో సీట్లు వచ్చిన వారికి అడ్మిషన్ పత్రాలను అందజేశారు..

సీట్లు పొందిన విద్యార్థినిలు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి ఈ జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మొదటి బ్యాచ్ విద్యార్థులుగా మీకు జీవితంలో ఎప్పటికీ గుర్తిండిపోతుందన్నారు. అలాగే మీరు ఈ ఏడాది మంచి ఫలితాలు సాధిస్తే.. మరింత పేరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత వ్రాత పరీక్ష నిర్వహించడానికి సమయం లేకపోవడం వలన ఈ ఏడాది మార్కుల ఆధారంగా అడ్మిషన్లు కల్పించామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి వ్రాత పరీక్ష ఆధారంగా రిజర్వేషన్ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో విద్యార్థినిల కోసం జూనియర్ కళాశాల ఉండాలని అప్పట్లో పరిటాల రవీంద్ర పరితపించే వారని.. ఆయన కల ఈ రోజు సాకారమైందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఈ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్ కళాశాలకు అనుమతి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

# మందలపు సాయిబాబు చౌదరికి గౌరవ డాక్టరేట్

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి, కూకట్ పల్లి

కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ వారి అవార్డుల ప్రదానోత్సవంలో, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా, రాజకీయ రంగాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారులు, హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు అత్యవసర సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.

మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపార రంగంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహాలను నిర్మించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ మందలపు






సాయిబాబు చౌదరి డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి ఈ డాక్టరేట్ రావడం ఎంతో సముచితమని కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# పలు వార్డులలో పర్యటించి సమస్యలు పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సోమవారం మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోందని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. ఆయన పట్టణంలోని 4వ 17వ పలు వార్డులలో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు ఇటీవల కురిసిన వర్షాలకు ఆయా వార్డులలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండి ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైర్మన్ గారు గమనించారు. దీనిపై వెంటనే స్పందించి వర్షపు నీరు సజావుగా సాగిపోయేలా మరియు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పేరుకుపోయిన మట్టిని, పూడికను తక్షణమే తొలగింపజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి గారు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం వార్డుల్లోని చిన్న చిన్న సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు ఈ పర్యటన మరియు మట్టి తొలగింపు కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ శానిటరీ జవాన్ ముజీబ్ నరేష్ మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించారు మున్సిపల్ చైర్మన్ చొరవతో సమస్య తక్షణమే పరిష్కారం కావడం పట్ల 4వహాహా17వ వార్డుల ప్రజలు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయం అధ్యక్షుడు కడారి తిరుపతి

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కడారి తిరుపతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషిచేసిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని అన్నారు అణగారిన వర్గాల అభ్యున్నతి సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సామాజిక సమానత్వం అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ చైర్మన్ సర్పంచులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com